## పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
మండలంలోని జన్వాడ గ్రామంలో వెలసిన పెద్దమ్మతల్లి ఆలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామెన భీం భరత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మతల్లి జాతర మూడవ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ నేతలు తెలిపారు. ఈకార్యక్రమంలో శంకర్‌పల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, జన్వాడ గ్రామ మాజీ ఎంపిటిసి మైసయ్య, ముదిరాజ్ సంఘ వైస్ ప్రెసిడెంట్ మన్నెం వెంకటేష్, బైగల రాములు, శ్రీశైలం, ఆలయ కమిటీ నిర్వాహకులు, ఆలయ కమిటీ చైర్మన్ బైగల రాజు, వైస్‌చైర్మన్ కొండకల్ మహేందర్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## దేశప్రగతికి కేంద్ర బడ్జెట్ దోహదం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
దేశ ఉజ్వల భవిష్యత్తుకు కేంద్ర బడ్జెట్ దిక్సూచి అని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ అంబేద్కర్‌విగ్రహం ఆవరణలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. బిజెపి ఘట్‌కేసర్ మున్సిపల్, మండలశాఖల అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బసవ రాజగౌడ్‌ల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌పై హర్షం వ్యక్తంచేస్తూ మోదీకి క్షీరాభిషేకం చేశారు. సుదర్శన్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమపథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గసభ్యురాలు కొమ్మిడి శోభారాణి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కంఠం లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చ నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులు, గుండ్ల బాల్‌రాజ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, నాయకులు గుండ్ల రామతీర్థ, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, మాధవి, బిగుడెం పాండుగౌడ్, శ్రీధర్, అనిల్‌గౌడ్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి భవన మరమ్మతు పనులు చేపట్టాలి

-నీటి సరఫరాకు అంతరాయం లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి
-అధికారుల సమీక్షాసమావేశంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్



అంగడిరైచూర్ పిహెచ్‌సిలో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**కొడంగల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవన మరమ్మతు పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కొడంగల్ మండలం అంగడి రైచూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికతనిఖీతో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర భ్ంగా ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్, లాబ రేటరీ, మందుల నిల్వగదితోపాటు ఔట్‌పేషెంట్, ఏఎంసి తదితర రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన లీకేజీలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉన్న 7 ప్రాథమిక ఉప ఆరోగ్యకేంద్రాలకు సరఫరా చేసిన మందులవివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధపరీక్షలపై ఆయన ఆరాతీశారు. కలెక్టర్ ఆకస్మికపర్యటనలో తహసీల్దార్ విజయ్ కుమార్, డాక్టర్లు బుస్రా, జ్యోతి, ఇతర వైద్యసిబ్బంది ఉన్నారు.

**నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి:**
నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా అభివృద్ధి పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బిశాఖలు చేపట్టే పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధితశాఖల అధికారులను సమీక్షించారు. ఈసందర భ్ంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికే మంజూరైన పనులను మొదలు పెట్టాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఉమ్మడి సర్వేలు చేపట్టి సమస్యలు తలెత్తకుండా పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో నీటి సరఫరాకు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పనులు చేపట్టే క్రమంలో విద్యుత్తు, నీటి సరఫరాను నిలిపి వేసేటప్పుడు ముందస్తుగా మీడియా ద్వారా ప్రజలు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వభవనాల మరమ్మతులతోపాటు విద్యుత్తు, పెయింటింగ్ పనులుచేపట్టి భవనాలను అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. కడాలో మంజూరైన అంగన్‌వాడీ, మండల సమీకృతభవనాలు, ప్రహరీగోడ, అదనపు తరగతిగదుల పనులను వెంటనే ప్రారంభించాలని, ఎస్సీ సబ్‌ప్లాన్‌కింద మంజూరైన రూ.5లక్షలలోపు సిసి రోడ్డు పనులను చేపట్టాలని అదేవిధంగా గ్రామకూడళ్ళలో నాణ్యమైన హైమాక్స్ వీధిదీపాలు సమకూర్చాలని తెలిపారు. ఈసమీక్షాసమావేశంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ వసంత్‌నాయక్, మిషన్‌భగీరథ ఎస్‌ఈ జగన్మోహన్, ఈఈ చల్మారెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ నీలావతి, వివిధశాఖల డిఈ, ఏఈలు పాల్గొన్నారు. అనంతరం కొడంగల్‌లో నిర్మించే మహాత్మాజ్యోతిబాపులే గురుకుల పాఠశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పరిశీలించారు. పాఠశాలభవన నమూనామ్యాపులను పరిశీలించి నిర్మాణ పనులపై తగు సూచనలు, సలహాలు చేశారు. కలెక్టర్‌తోపాటు కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ విభాగాధికారులు ఉన్నారు.

## గ్రామాలపై డ్రోన్ల చక్కర్లు



గ్రామాలపై చక్కర్లుకొడుతున్న డ్రోన్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
రాత్రివేళల్లో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలం మధురాపురం, కమ్మదనం, శేరిగూడ తదితర గ్రామాలపై నాలుగుడ్రోన్లు చక్కర్లు కొడుతుండడంతో పల్లెప్రజలు కంగారుపడుతున్నారు. అసలేం జరుగుతుందో తెలియక తికమకపడుతున్నారు. రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్‌నియోజకవర్గం ఫరూఖ్‌నగర్‌మండలం మధురాపురం, కమ్మదనం, శేరిగూడ తదితరగ్రామాలపై నాలుగుడ్రోన్లు చక్కర్లుకొడుతున్నాయి. రాత్రివేళలో సిగ్నల్‌లైట్లలో మిలమిలా మెరుస్తూ ఇళ్లపై డ్రోన్లు తిరుగుతుండడంతో ప్రజలు వాటిని తదేకంగా చూస్తు న్నారు. ఎందుకు ఇవి చక్కర్లుకొడుతున్నాయని ఒకరినొకరు ప్రశ్నించుకుంటు న్నారు. కమ్మదనానికిచెందిన కొంతమంది షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కూడా తెలిసింది. రాత్రివేళలో అలజడి సృష్టిస్తున్న డ్రోన్ వ్యవహారంపై పోలీసులు చర్యలుతీసుకోవాల్సి న అవసరం ఉంది. రాత్రివేళల్లో అనుమానాస్ప దంగా గ్రామాలపై వస్తున్న డ్రోన్ల వ్యవహారం ఏమిటని నిజం తేల్చాల్సి న అవసరం ఉందన్నారు.

## ఓటర్ల జాబితాపై సమీక్ష



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపిడిఓ మమతాబాయి పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీల వార్డులవారీగా ముసాయిదా ఓటర్లజాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో శామీర్‌పేట ఎంపిడిఓ మమతాబాయి సమీక్షించారు. మంగళవారం శామీర్‌పేట మండలపరిషత్ కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితాలు ప్రచురించినందున వాటిపై అభ్యంతరాలు తెలియజేయవచ్చని ఆమె వివరించారు. గత సెప్టెంబరు 28న, గత నవంబరు 30న సప్లిమెంటరీ ఓటర్ల జాబితా, సప్లిమెంటరీ2 ఓటర్లజాబితాలమీద అభ్యంతరాలు ఉంటే తెలియజేయుటకు రాజకీయనాయకులతో సమావేశం నిర్వహించినట్లు ఎంపిడిఓ మమతాబాయి వివరించారు. మండలంలో గ్రామపంచాయతీలు, వార్డులు, ముసాయిదా ఓటర్లజాబితాలపై సమీక్షించారు. ఈసమావేశంలో మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండల సిపిఎం కార్యదర్శి ఎం.కిష్టప్ప, మండల సిపిఐ కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

## పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు



పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు నల్ల కృష్ణమాదిగ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
ఈనెల 7న నగరంలో జరిగే ఎంఆర్‌పిఎస్ లక్షలడప్పులు, వేలగొంతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున పెద్ద ఎత్తున ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగలు పాల్గొని విజయవంతం చేయాలని మూడుచింతలపల్లి మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు నల్ల కృష్ణమాదిగ కోరారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలకేంద్రంలో ఎంఆర్‌పిఎస్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినవిధంగా రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో చెప్పినవిధంగా ఎస్సీ వర్గీకరణ అమలుకు తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నగరంలో భారీ బహిరంగసభ లక్షలడప్పులతో, వేలగొంతులతో కార్యక్రమాన్ని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల నర్సింలు, శామీర్‌పేట మండల మాజీ అధ్యక్షులు జహంగీర్, నాయకులు ఎం.కుమార్, పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డునిర్మాణంలో భూములు కోల్పోతున్నవారి జాబితా రూపకల్పనపై సమీక్ష

-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



అధికారులతో సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
నగరంలోని జెబిఎస్ నుంచి తూంకుంట శివారు శామీర్‌పేట ఓఆర్‌ఆర్ సర్కిల్ వరకు కారిడార్ రోడ్డునిర్మాణం చేపట్టనున్నందున భూములు కోల్పోతున్నవారి జాబితా రూపకల్పన చేయటానికి సంబంధిత అధికారులతో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సమీక్షించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి కారిడార్ రోడ్డునిర్మాణం భూములసేకరణ, భూములు కోల్పోతున్నవారి జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా భూసేకరణాధికారి కె.శంకర్‌కుమార్, శామీర్‌పేటమండలతహసీల్దార్ యాదగిరిరెడ్డి, అల్వాల్ తహసీల్దార్ రాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు

-సప్తవాహనాలపై శ్రీదేవి, భూదేవిసమేతంగా ఊరేగిన శ్రీవారు



విశేష అలంకరణలతో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్న శ్రీవారు

**కొడంగల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
పేదలపెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుసంధానంగా కొనసాగుతున్న శ్రీవారిఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి ఆలయంలో మాదిరిగానే శ్రీవారి ఆలయంలో మంగళవారం ఉదయంనుంచి సాయంత్రం వరకు శ్రీదేవి, భూదేవిసమేతం గా శ్రీవేంకటేశ్వరస్వామివారు సప్తవాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మాట్లా డుతూ రథసప్తమి ఉత్స వాలలో ఒకరోజు బ్రహ్మోత్స వం నిర్వహించడం అనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. రథసప్తమి సందర్భంగా ఆలయంలో స్వామివారికి విశేషాలంకరణలతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సూర్యప్రభ, చిన్నశేషవాహనం, గరుడవాహన సేవ, హనుమంతవాహనసేవల అనంతరం మధ్యాహ్నం 12గంటలకు ఉత్స వమూర్తులకు అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్పవృక్ష వాహనసేవ, సాయంత్రం సర్వభూపాల వాహనసేవ, రాత్రి చంద్రప్రభ వాహనంపై బాలాజీ మాడవీధుల్లో శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారు ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈసందర్భంగా కొడంగల్‌తోపాటు పరిసర ప్రాంతాలైన తాండూర్, పరిగి, కోస్గీ, మహ బూబ్‌నగర్, హైద్రాబాద్ తదితరప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలునిర్వహించారు. ఆలయ ఈఓ రాజేందర్‌రెడ్డి, ఆలయధర్మకర్తలునందారంశ్రీనివాస్, నందారంరత్నం, నందారంమధు, నందారం ప్రశాంత్‌లతోపాటు పట్టణప్రజలు పాల్గొన్నారు.

## శాసనసభల్లో ఎస్సీ వర్గీకరణకు తీర్మానం

-జిల్లావ్యాప్తంగా మాదిగలు, మాదిగ ఉపకులాల నాయకుల సంబరాలు



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణమాదిగ

**మహేశ్వరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**
గత 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ చేస్తున్న పోరాటానికి అనుకూలంగా రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఎస్సీవర్గీకరణ ఏకసభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్టును అమలుచేస్తూ తీర్మానించింది. మందకృష్ణమాదిగ చేస్తున్న పోరాట ఫలితాన్ని గుర్తించిన రాష్ట్ర కాంగ్రెస్‌ప్రభుత్వం శాసనసభలో తీర్మానించడం, ముఖ్యంగా రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని మాదిగలు, ఉపకులాలు జిల్లావ్యాప్తంగా అన్నిగ్రామాలు, మండలాలు, పట్టణాల్లో సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్, నాయకులు నర్సింహ్మా, ప్రవీణ్, యాదయ్య, సుందర్, సాయిలు, శ్రీశైలం, దశరథ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో అవకతవకలు

-నాసిరకంగా నిర్మించిన రాతికట్టలు
-ఇష్టానుసారంగా నిర్మించి డబ్బులు స్వాహా



నాసిరకంగా నిర్మించిన రాతికట్ట



అవసరం లేకున్న నిర్మించిన ఎల్‌బి

**పెద్దేముల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
ఉపాధిహామీలో భారీగా అవకతవకలకు పాల్పడి ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. పెద్దేముల్‌మండలం సిద్దన్నమడుగు తాండాలో గతసంవత్సరం నవంబర్, డిసెంబర్ మాసాలలో ఆయా రైతుల పొలాల వద్ద కాలువలకు అడ్డంగా రాతికట్టలు నిర్మించారు. సుమారు 70 నుంచి 80 రాతికట్టల్లో సగంవరకు నాసిరకంగా నిర్మించి బిల్లులు డ్రా చేసుకున్నారు. అంతేగాకుండా రైతుల పొలాలకు వరాలు (ఎల్‌బి) అవసరం లేకున్నా ఇష్టానుసారంగా నిర్మించి సొమ్ముచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మొత్తము రూ.23 లక్షల పనులు చేసినట్లు రికార్డుల్లో నమోదుచేశారు. గ్రామంలో ఉపాధిహామీ పనులు చేపట్టేటప్పుడు దండోరా వేయించి గ్రామస్థుల సమక్షంలో గ్రామసభ నిర్వహించవలసి ఉంటుంది. అదేంలేకుండా ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది ఇష్టానుసారంగా నిర్మించి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదీకాకుండా రైతులపొలాల్లో వారే రాతికట్టలు నిర్మించుకొని ఉపాధిహామీ ద్వారా డబ్బులు డ్రా చేసుకోవలసి ఉంటుంది. కాని రాతికట్టల పనులు చేపట్టడానికి ఇతరరాష్ట్రానికి సంబంధించిన ఓ కాంట్రాక్టర్‌కు అప్పజెప్పినట్లు తెలిసింది. అట్టి కాంట్రాక్టర్ ఇష్టానుసారంగానిర్మించి డబ్బులు డ్రాచేసుకున్నట్లు సమాచారం. గ్రామస్థులకు సమాచారం ఇవ్వకుండా ఎవరికివారే ఇష్టానుసారంగా ఉపాధిహామీ పనులు చేపట్టి డబ్బులు దుర్వినియోగం చేసుకోవడంపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చేపట్టిన పనులకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించక రికార్డులు నమోదుచేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి పనులపై ఆరాతీయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. చేపట్టేపనులను తమకు సమాచారం ఇవ్వకుండా ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా, నాణ్యతలేకుండాచేపట్టి ప్రజాధనం వృథా చేసారని తాండావాసులు పేర్కొంటున్నారు. ఉపాధిపనులను నాసిరకంగా చేపట్టారని ఏపిఓ నర్సిములును వివరణకోరగా చేసినపనులకే మెజర్‌మెంట్‌ప్రకారం బిల్లులు చెల్లించామని, పనులను నాసిరకంగా చేపట్టామనే దానిలో వాస్తవంలేదని అన్నారు.

## గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
జిల్లాకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలోగల ఈవిఎం గోడౌన్‌ను కలెక్టర్ ప్రతీక్‌జైన్ మంగళవారము సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవిఎం గోడౌన్‌కు వేసినసీళ్ల ు పరిశీలించి, సిసిటివిలో బ్యాలెట్‌యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్లు, ఇతర ఎన్నికలసామగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీచేశారు. ఈవిఎంగోడౌన్ వద్ద పోలీసు బందోబస్తుతీరును పరిశీలించారు. రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు. ఆయనతోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్‌హాలి, సంబంధిత అధికారులు ఉన్నారు.



ఈవిఎం గోడౌన్ సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## బిసి హక్కుల సాధన సమితి ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిసి హక్కుల సాదన సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం 5న ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా బిసి హక్కుల సాధన సమితి అధ్యక్షులు సిహెచ్ దశరథ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహిస్తున్నట్లు బిసిలుపాల్గొని జయప్రదంచేయాలని కోరారు. ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ ధర్నాచేస్తున్నందున బిసిలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. దీనిలో ఆయనతోపాటు జిల్లానాయకులు డి.జంగయ్య, నిమ్మల నర్సింహ్మా, డిజి నరేంద్రప్రసాద్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
తమభూములను కబ్జాకోరల నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారంతో 25వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ.. నిరుపేద గిరిజనులకు సంబంధించిన 80ఎకరాల భూమిని కబ్జాచేసి గిరిజనులపై కేసులు నమోదుచేసి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వంస్పందించి తమకు న్యాయంచేయాలని లేనిపక్షంలో ఆందోళనను మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

## ఫ్లైఓవర్‌పై విద్యుత్‌షాక్‌తో కారు దగ్ధం

-ప్రాణాపాయం నుండి తప్పించుకున్న ప్రయాణికులు



అన్నోజిగూడ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై విద్యుత్‌షాక్‌తగిలి కారు కాలిపోతున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై అన్నోజిగూడ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ప్రమాదవశాత్తూ రన్నింగ్ కారులో మంటలు చెలరేగడంతో కారు దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోచారం ఐటీ కారిడార్ పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ గచ్చిబౌలి దర్గా నుండి నలుగురు స్నేహితులు కొమురవెల్లి దర్శనార్థం కారులో బయలుదేరి వస్తుండగా అన్నోజిగూడ ఫ్లైఓవర్ బ్రిడ్జిపైకి రాగానే కారులో విద్యుత్తు షాక్ తగిలి మంటలు చెలరేగాయి. దీంతో కారులో ఉన్న ప్రయాణికులు అప్రమత్తమై కారుదిగడంతో ప్రాణాపాయం తప్పిందని పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి ఫైర్ ఇంజిన్‌ను రప్పించి మంటలు ఆర్పివేశారు. పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రాణంతీసిన చెరువులో ఈత సరదా

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
మద్యంమత్తులో ఉన్న ఒక వ్యక్తి బొంరాస్‌పేట్ పెద్దచెరువులో ఈతకు వెళ్ళి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుద్యాల్‌మండలం కుదురుమళ్ళగ్రామానికి చెందిన గంగన్‌పల్లి రాజు (30) అనే వ్యక్తి తన సమీపబంధువు అయిన గంగన్‌పల్లి ప్రసాద్‌తో కలిసి పరిగి నుండి స్వంతగ్రామం కుదురుమళ్ళకు బయలుదేరారు. మార్గమధ్యంలో బొంరాస్‌పేట్ పెద్దచెరువు దగ్గరకు వచ్చి బతుకమ్మఘాట్ మెట్లదగ్గర సరదాగా ఈతకు చెరువులో దూకడంతో, మద్యంమత్తులో ఉండడంతో నీటిలో మునిగిపోయి మృతిచెందడం జరిగిందని తెలిపారు. స్థానికులు పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీస్‌లు మృతుడిశవాన్ని బయటకుతీసి పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## మాతాశిశు ఆసుపత్రిలో పసికందు మృతి

**తాండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
వికారాబాద్‌జిల్లా తాండూరుపట్టణం హైదరాబాద్ రోడ్డుమార్గంలోని మాతాశిశు ఆసుపత్రిలో ఓ పసికందు మృతిచెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే పసికందు మృతిచెందిందంటూ బాధిత కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈసంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం తట్టెపల్లిగ్రామానికి చెందిన పిట్ల నర్సింలు భార్య రాజేశ్వరి నిండుగర్భిణి. సోమవారం రాత్రి పురిటినొప్పులు రావడంతో 9గంటల సమయంలో తాండూరులోని మాతాశిశు ఆసుపత్రికి తరలించారు. సుమారు గంట తరువాత బాబుపుట్టి చనిపోయినట్లు వైద్యులు తెలిపారని భర్త నర్సింలు తెలిపారు. అసుపత్రికి వచ్చిన తరువాత సరైన వైద్యం అందించలేదని చాలా సమయం నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మరోవైపు వైద్యులు మాట్లాడుతూ.. రాజేశ్వరికి వైద్యసేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయలేదని చెప్పుకొచ్చారు.

## సింగపూర్ చేరుకున్న డాక్టర్ రవీందర్ రెడ్డి



సింగపూర్ చేరుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, తదితరులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4 :** సింగపూర్‌లో జరుగుతున్న అంతర్జాతీయ సెమినార్‌కు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన డాక్టర్ రవీందర్ రెడ్డి మంగళవారం చేరుకున్నారు. సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రతినిధి ప్రొఫెసర్ థాం షాంగై అంతర్జాతీయ విమానాశ్రయంలో వీరిని కలుసుకొని స్వాగతం పలికారు. భారతదేశం తరఫున అసిస్టెంట్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి క్లైమేట్ మెడిగేషన్ పై అరబిందో ఆర్గనైజేషన్ ఇండియా ప్రెసిడెంట్ ఘోష్, నాగాలాండ్‌కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ బాలయోగి, ఉన్నత విద్యలో సస్టైనబిలిటీ మీద, మహారాష్ట్ర నుంచి డాక్టర్ సకినా ఈటబుల్ కాస్మొటిక్స్ పైన, వ్యవసాయరంగంలోని మార్పులపై ప్రజంట్ చేయబోతున్నట్లు తెలిపారు.

## నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం



అలియాబాద్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జిల్లా బిజెపి నూతన అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, రాష్ట్రకార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, అధ్యక్షులు కొరివి కృష్ణ,పలువురు నాయకులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ప్రాధాన్యత ఇవ్వటం పట్ల ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పలువురు బిజెపి నాయకులు పాల్గొని పాలాభిషేకం చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం రోడ్లు,భవనాల నిర్మాణాలకు, వ్యవసాయానికి, బడుగు బలహీనవర్గాల వారి తెలంగాణలో అభివృద్ధి పనుల కోసం కేంద్రం బడ్జెట్ కేటాయింపులు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులు ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ, తూంకుంట మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, ఎంసిపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, పలువురు బిజెపి సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనలో కాంగ్రెస్ పార్టీ రికార్డు

### బిసి సెల్ తాలుకా అధ్యక్షుడు చంద్రశేఖర్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బీసీలకు అన్యాయం చేసిందని బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బయటకు ప్రకటించలేదని, బీఆర్ఎస్ హయాంలో ఏ వర్గాల ప్రజలకు న్యాయం జరగలేదని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కుల మత వర్గాలకు అతీతంగా ప్రజలకు న్యాయం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేసి రాష్ట్రంలో బీసీలు, మైనార్టీలు, ఎస్సీలు, ఎస్టీలు ఉప కులాల జాబితా రాష్ట్ర ప్రజలకు తెలిసే విధంగా ప్రకటించిందని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందనిధీమా వ్యక్తం చేశారు. రిజర్వేషన్లపై చర్చ జరుగుతుందని, దీనిపై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా అసెంబ్లీలో చర్చ కొనసాగించారని కాంగ్రెస్‌పార్టీ బిసి సెల్ తాలుకా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టీపీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీసెల్ రాష్ట్రఅధ్యక్షుడునూతి శ్రీనివాస్ గౌడ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ మండలాల అధ్యక్షులు వెంకటరమణ, పెంటయ్య, వెంకటేష్, బసప్ప, మల్లేష్, బి.గోవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

## పండగ సాయన్నను స్ఫూర్తిగా తీసుకోవాలి

### మెదక్ కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్



నీలం మధును సన్మానిస్తున్న షాద్‌నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04 :** పేదల కోసం పోరాడిన గొప్ప యోధుడు పండగ సాయన్న అని మెదక్ కంటెస్టెడ్ ఎంపీ, కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈనెల 9న ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మహల్ ఎలికట్ట గ్రామంలో నిర్వహించే పండగ సాయన్న, మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహావిష్కరణ వేడుకలను గ్రామ ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ముదిరాజ్ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన నాయకులు మంగళవారం నీలం మధు ముదిరాజ్ నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనవంతులతో పోరాడి పేదలకు సాయం చేసిన గొప్ప పోరాట యోధుడు పండగ సాయన్న అని కొనియాడారు. ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలని, ముదిరాజుల హక్కులను సాధించేంత వరకు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్‌ను షాద్‌నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భైరమోని మల్లేష్, గుర్రంపల్లి మల్లేష్, పూజారి మల్లేష్, కొండె యాదయ్య, మంగ అశోక్, పిట్టల అంజన్న, నీరటి శివ, భీమయ్య, ఢిల్లీ ఋశివ, కె.వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని మరింత బలోపేతం చేస్తాం

**బిజెపి నూతన అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్**
**శామీర్‌పేట మండలానికి ప్రత్యేక గుర్తింపు నిచ్చిన బిజెపి**
**ఘనంగా సన్మానించిన బిజెపి సీనియర్ నాయకులు**



నూతన బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించిన సీనియర్ బిజెపి నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్,పాల్గొన్న పలువురు .

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** జిల్లాలో బిజెపిని మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానని, అందరి నాయకుల, కార్యకర్తల సహకారంతో పార్టీని ముందుకు తీసుకవెళ్తానని మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ పేర్కొన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో (తూంకుంటలో) జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులుగా నియ మితులైన బుద్ది శ్రీనివాస్‌ను బిజెపి సీనియర్ నాయకులుకాసుల ఈశ్వర్‌గౌడ్ ఆయనను ఘనంగ సన్మానించి అభినందనలు తెలియ జేశారు. శామీర్‌పేట ఉమ్మడి మండలానికి బిజెపిఅదిష్టానం ప్రత్యేక గుర్తింపును ఇచ్చిందని, ఈసారి బిసికి జిల్లా అధ్యక్షపదవి నిర్వహణకు అవకాశం కల్పించటంపట్ల బిజెపి సీనియర్ నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.
పలువురు బిజెపి నాయకులు పాల్గొనిబుద్దిశ్రీవాస్‌ను సన్మానించి అభినం దించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి నూతన అధ్యక్షుల ుబుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీని మరింత పటిష్టం ర్చటానికి, పార్టీ కార ్యక్రమాలను విజయవంతం చేయటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలని, కష్టపడి పనిచేసే వారిని పార్టీ గుర్తింపు ను ఇస్తుందని అన్నారు.
గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పలుపదవుల్లో కొనసాగటం, జిల్లా అధ్యక్ష బాధ్యతలు నిర్వహించటానికి పార్టీ నుంచి అవకాశం లభించటం అదృష్టంగ భావిస్తున్నట్లు తెలిపారు సంస్థాగతంగ పార్టీని బలోపేతం చేయనున్నట్లు అందరిసహకారంతో ముందుకు వెళ్లటానికి సహకరి ంచాలని, అందరికి అందుబాటులో ఉంటూ పార్టీ కోసం పనిచేస్తానని బుద్ది శ్రీనివాస్ అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న అభివృద్ధి,అమలు చేస్తున్న సంక్షేమపథకాలనుప్రజల్లోకి తీసుకవెళ్లటం జరుగుతుందని,తనను ఘనంగా సన్మానించి అభిన ందనలుతెలిపిన పార్టీనాయకులకు, కార్యకర్తలకు ఆయన దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్‌తో పాటుజిల్లా పార్టీకార్యదర్శిఎన్.హైమారెడ్డి,మాజీఎంపిపి బి.చంద్ర శేఖం యాదవ్, తూంకుంట మున్సి పల్ బిజెపిఅధ్యక్షులు పి. నర్సింహ్మారెడ్డి, మండలాల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ, ఎన్.శ్రీనివాస్, పార్టీనాయకులుబి.జంగారెడ్డి, నరేందర్‌గౌడ్, కె. యాదగిరి, నరేందర్‌రెడ్డి, కరుణాక రౌడ్, సుభాష్ గౌడ్, భాష, వెంకటేశ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి నాథుని దేవాలయం రెండవ వార్షికోత్సవ వేడుకలు



దేవాలయంలో పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

**నందిగామ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** పవిత్ర రథసప్తమి.. శ్రీ సాయినాథుని రెండో వార్షికోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం నందిగామ మండల కేంద్రంలోని శ్రీ సాయి శివ రామచంద్ర స్వామి దేవాలయంలో తాజా మాజీ సర్పంచ్ జిల్లేల్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో అడ్వకేట్ విక్రమ్ శర్మ, బోర్ర జంగయ్య, బి జంగయ్య గౌడ్, లంకాల రామ చంద్రారెడ్డి, బుద్దగోల్ల అంజయ్య , గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన భూదాన్ రైతుల ధర్నా



నందిగామలో ధర్నాలో పాల్గొన్న భూదాన్ రైతులు.

**నందిగామ ఫిబ్రవరి 4 ప్రభాత వార్త:** నందిగామ గ్రామంలో భూధాన్ భూమి పట్ట పొందిన దళిత రైతుల ధర్నా రెండో రోజు మంగళవారం కొనసాగింది. ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ వాది పార్టీ సంగమేశ్వర, అడ్వకేట్ అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ధర్నాలో రైతులు కావలి శ్రీనివాస్, బొంగుపల్లి జంగయ్య శివ్వగల్ల పోచయ్య, యాదమ్మ ,కమలమ్మ ,వెంకటమ్మ, సబిత తదితరులున్నారు.

## ప్రారంభమైన ఎట్లఎర్రవల్లి చిన్నవాగు పనులు

**.షాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** షాబాద్ మండలం ఎట్లఎర్రవల్లి గ్రామ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. బ్రిడ్జి నిర్మాణ పనులను సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి మంగళవారం పరిశీలించి మాట్లాడారు. పనులు నాణ్యతతో చేయాలని త్వరలో నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రాజేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, వీరేందేర్ గుప్త, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, సాయిగణేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించాలి

**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సాహించి వారిలో దాగివున్న ప్రతిభను ప్రతి ఒక్కరు గుర్తించాలని శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ్మ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ పరిధి 15వ వార్డు అయ్యప్ప రెడ్డిగూడ, ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు సాత అరుణాదేవి ట్రస్ట్ ద్వారా వస్తు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ సాత అరుణాదేవి ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపి రాజేందర్‌పై అసత్య ప్రచారంపై ఖండన

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మకూడదని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న ఎంపీ రాజేందర్‌పై కుతంత్ర రాజకీయ ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన రాజేందర్ రాష్ట్ర మంత్రిగా నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించారని పార్టీ సిద్ధాంతాలతో బిజెపిలో ఎంపీగా ఎన్నికై ఉన్నత స్థాయికి వస్తున్నారని ఆయన ఎదుగదలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి హెచ్చరికలు జారీ చేస్తున్నామని పార్టీ ఆధ్వర్యంలో కుట్రలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారు.

## పదోన్నతులు బాధ్యతలను పెంచుతుంది



ఎస్సై యాదయ్యను సన్మానిస్తున్న బిజెపి నేతలు

**ఆమనగల్లు, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు పొందే పదోన్నతి పదవులతో మరింత బాధ్యత పెరుగుతుందని బిజెపి నాయకులు వద్దె రాజు ,జనిగల గిరి యాదవ్ అన్నారు. అంకితభావంతో చేసే ఎటువంటి పదవులైన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు పేర్కొన్నారు ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా బాధ్యతలు నిర్వహిస్తూ ఎస్సైగా పదోన్నతి పొందిన అధికారి యాదయ్యను మంగళవారం వీరు శాలువాతో సత్కరించి అభినందించారు. శాంతి భద్రతల విషయంలోపోలీస్ పాత్ర వెలకట్టలేనిదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వద్దె రాజు, బైకని అశోక్, జనిగల గిరి అమర్నాథ్, గుజ్జరి గోపి, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## కబడ్డీలో మానసకు గోల్డ్‌మెడల్..సత్కారం



మానసను సన్మానిస్తున్న సీఐ పరశురాం, ఎస్ఐలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ కబడ్డీ క్రీడలో బంగారు పతకం సాధించారు. కరీంనగర్‌లో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్‌మీట్‌లో ఆమె పాల్గొని కబడ్డీలో ఉత్తమ ఆటతీరును ప్రదర్శించగా గోల్డ్‌మెడల్‌తో పాటు ఆమ్స్ రెజ్లింగ్‌లో బ్రౌంజ్‌మెడల్ సాధించారు. ఈసందర్భంగా మంగళవారం ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ పందిరి పరశురాం ఆధ్వర్యంలోపిసిమానసనుశాలువాతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు.ఎస్ఐలు బి.ప్రభాకర్‌రెడ్డి, శేఖర్, నర్సింహ్మ, ఇంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవసంఘం అధ్యక్షునిగా పటేల్ విజయ్‌కుమార్ ఎన్నిక



**దౌల్తాబాద్,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:**
కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక చెన్నకేశవ ఫంక్షన్‌హాల్‌లో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంగళవారంరోజు అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షునిగా దౌల్తాబాద్ మండల మాజీఎంపీపీపటేల్ విజయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంధర్భంగా...వికారాబాద్ జిల్లా యాదవసంఘం అధ్యక్షులు జింకల యాదయ్య యాదవ్,కొడంగల్ తాలుకా యాదవ సంఘం అధ్యక్షులు మన్నెబస్వరాజ్‌యాదవ్ మాట్లాడుతూ ...కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక శాతం ఓటర్లలో రెండవ స్థానంలో ఉన్న యాదవులను అన్ని రాజకీయ పార్టీలు అనగదొక్కుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎన్నికలప్పుడే యాదవులను వాడుకొని తర్వాత విస్మరించడం క్షమించరాని విషయమని అన్నారు.
వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గంలోని జెడ్పిటీసీ,ఎంపీటీసీ, సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు మెంబర్లుగా యాదవులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు.రాజకీయ పార్టీలు యాదవులకు ప్రాముఖ్యత ఇవ్వని పక్షంలో స్వతంత్రంగా పోటీ చేయాలని వారు ఈ సంధర్భంగా కోరారు.చదువులో వెనుక బడిన యాదవుల పిల్లలు చదువుకునేందుకు ప్రాముఖ్యత ఇచ్చి చదివించేందుకు ప్రోత్స హించాలని,చదువుకుంటే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉందని,ఉన్నత చదువులు చదివే పిల్లలకు యాదవ సంఘం అండగా ఉండాలని ఈసంధర్భంగా వారు కోరారు.దౌల్తాబాద్ మండల యాదవ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన పటేల్ విజయ్‌కుమార్ యాదవ్‌ను ఈ సంధర్భంగా మండలంలోని పలుగ్రామాలనాయకులు పుష్పమాలలో సత్కరించి అభినందించారు. అధ్యక్షునిగా ఎన్నికైన విజయ్‌కుమార్ యాదవ్ ఈ సంధర్భంగా మాట్లాడుతూ...రాజకీయంగా చదువులో వెనుకబడిన యాదవులు అభివృద్ధి కొరకు తనవంతు కృషిచేస్తానని అందరికీ అందుబాటులో ఉండిసేవ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యాదవసంఘం ఉపాధ్యక్షులు కొండ వేణుగోపాల్‌యాదవ్, దుద్యాల మండలంయాదవ సంఘం అధ్యక్షులు కావలి నర్సింలు యాదవ్, తాలుకా యాదవ సంఘం సీనియర్ నాయకులు బల్లా యాదగిరి పటేల్,నారాయణపేట జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు రఘు,అల్లాపురం నర్సిములు యాదవ్, తిమ్మారెడ్డిపల్లి నర్సిములు, గోవిందు యాదవ్,మాజీ ఉపసర్పంచ్ హన్మప్ప యాదవ్,మల్లేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,హన్మంతు యాదవ్ పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



:ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4 :** ప్రజలందరు బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ పండగ చేసుకుంటుంటే ఇది చూసి కాంగ్రెస్ పార్టీకి కడుపు ఉబ్బిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, షాద్‌నగర్ బీజేపీ సీనియర్ నాయకుడు అందె బాబయ్య విమర్శించారు. మంగళవారం పట్టణ చౌరస్తాలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన అందె బాబయ్య రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సామాన్యులకు, పేదలకు, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ బడ్జెట్ ప్లాన్ చూసి కాంగ్రెస్‌పార్టీ నాయకులకు కళ్లు మండుతున్నారని, కడుపు ఉబ్బిపోతుందని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసిన బడ్జెట్ ఇదని అన్నారు. హరిభూషన్ మాట్లాడుతూ 2014కు ముందు దేశం ఎన్నో అప్పుల్లో కూరుకుపోయిందని, ప్రధాని మోదీ వచ్చాక వరుసగా మూడు దఫాలుగా అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4 :** పెండింగ్ బిల్లులు అందని సర్పంచ్‌లు తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచులపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందంటూ సర్పంచుల సంఘం నాయకుడు పల్లె శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు రూ.1300 కోట్లు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణ, అంతర్గత మరుగుదొడ్లు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠ థామం, మన ఊరు మన బడి, పల్లె ప్రగతి, జీపీ భవన నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులకు సొంత నిధులు వెచ్చించి నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులు అందక రాష్ట్రంలోని 12,769 మంది మాజీ సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కుల గణనను తిరస్కరిస్తున్నాం

### బిఎస్పి జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04 :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కుల గణనను తిరస్కరిస్తున్నామని బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్ తెలిపారు. బీఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే పేరుతో చేసిన గణాంకాలకు, నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో చేపట్టిన గణాంకాలకు పొంతనలేదని తెలిపారు. 2014 నుండి 2024 వరకు అగ్రకులాల జనాభా 5 శాతం పెరిగినట్లు చూపారని, బీసీ జనాభాను మాత్రం 5 శాతం తగ్గినట్లు లెక్క చూపినట్లు పేర్కొన్నారు. ఇది బీసీల అణచివేతకు కుట్ర అని అన్నారు. 18శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా నేడు 17 శాతంగా తగ్గిస్తూ తప్పుడు లెక్కలు చూపారన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు తూతూ మంత్రంగా సర్వే చేపట్టి 85 శాతం ఉన్న బహుజనులకు అన్యాయం చేశారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కుల ఉద్యమాలతో పాటు రాజకీయ వాటాలను పెంచే ఉద్యమాలను బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, సోషల్ మీడియా ఇంచార్జి కొండేటి మహేందర్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మున్సిపాలిటీ అధ్యక్షుడు నీరటి రాజు పాల్గొన్నారు.

## టి.ఆల్‌మేవా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎం.డి.అమీర్‌పాషా

**షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :** టి.ఆల్‌మేవ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన ఎండి.అమీర్ పాషాను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎండి ఉబేదుల్లా, టి.ఆల్‌మేవ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.ఫారూఖ్ హుస్సేన్‌లు మంగళవారం ఎం.డి.అమీర్‌కు నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎం.డి.అమీర్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో టి.ఆల్‌మెవ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌కు, టి.ఆల్‌మెవ రాష్ట్ర అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని,అదేవిధంగా తనకు అప్పగించిన బాధ్యతలకు వందశాతం న్యాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## గురుకుల్ అభివృద్ధికి ఉత్తరాల ఉద్యమం



ఘట్‌కేసర్ పోస్టాఫీసులో మంత్రులకు ఉత్తరాలు వేస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాసంస్థను అభివృద్ధి చేయాలని కోరుతూ చేపట్టిన ఉత్తరాల ఉద్యమం కొనసాగుతున్నది. ఘట్‌కేసర్ తపాలా కార్యాలయంలో మంగళవారం మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, పూర్వవిద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు పోస్టు ద్వారా లేఖలు రాసి పంపిస్తున్నారు. కేశవపట్నం అంజనేయులు ఉత్తరాలపు స్పీడ్‌పోస్టు ద్వారా పంపగా మాజీ వార్డుసభ్యులు కొత్తకొండ వెంకటేష్, పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్‌కుమార్, శశిధరణ్, సార శ్రీనివాస్‌గౌడ్, గాజుల వీరేందర్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం



శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం

**తలకొండపల్లి ఫిబ్రవరి 4:ప్రబాతవార్త ;**
చుక్కాపూర్ గ్రామ శివారు ప్రాంతంలోని వెలిసిన అతి పురాతనమైన దేవాలయం బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో ఈనెల మూడు నుండి ఏడు వరకు నిర్వహించి తలపెట్టిన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం దేవాలయ ప్రాంగణంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం కనుల విందుగా కొనసాగింది. స్వామివారి కళ్యాణాన్ని గ్రామానికి చెందిన ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ ఏమిరెడ్డి ప్రియాంకపాండురంగారెడ్డి దంపతులు కళ్యాణాన్ని జరిపించారు. ఈకళ్యాణాన్ని వేద పండితులు ఆంజనేయ శర్మ, వెంకటేశ్వర శర్మ, శ్యాం సుందర శర్మ, రామ శంకర శర్మల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈసందర్భంగా భక్తులకు పాండురంగారెడ్డిదంపతులు అన్నదానకార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్యాంసుందర్ గుప్తా దంపతులు, నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, డిసిసి మోహన్ రెడ్డి,అంజిరెడ్డి యాదయ్య గౌడ్ రంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, పెద్దయ్య గౌడ్, సత్తిరెడ్డి, మధుసూదన్, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రయ్య, జంగారెడ్డి ,బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, సంతోష్ రెడ్డి, మల్లయ్య, డేవిడ్, వెంకటయ్య, కాలూరు నరసింహ, విరాట్, కొప్పు యాదయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామనాథం, ఉపాధ్యాయ బృందం మహిళలు భక్తులు పాల్గొన్నారు

## విద్యా విజ్ఞాన విహారయాత్రకు విద్యార్థులు



**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి4,ప్రబాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్‌పేట్‌కు చెందిన ఉపాధ్యాయులు,విద్యార్థులు సోమవారం విద్యా విజ్ఞాన విహరయాత్రకు నాగార్జునసాగర్‌కు వెళ్ళారు.9,10వ తరగతికి చెందిన 121మంది విద్యార్థులు ఈ విహరయాత్రకు వెళ్లడం జరిగింది. నాగార్జున కొండ,సాగర్ బోటింగ్,విద్యుత్ హౌస్, బుద్దవనం, సందర్శించి విద్యార్థులకు క్షేత్రస్థాయిలో పర్యటించి అనుభవాలు,చరిత్ర ఆంశాలను తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిలాల్, ఉపాధ్యాయులు మల్లయ్య, అనిల్‌కుమార్, చంద్రశేఖర్, శివరాజ్, వెంకటయ్య, మాధవరెడ్డి, ఎజాజ్, పిఈటీ శ్రీకాంత్, మహిళా ఉపాధ్యాయులు సుశీల,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కవితను కలుసుకున్న మహేశ్



జాగృతి అధ్యక్షురాలు కవితను కలుసుకున్న మహేశ్

**ఆమనగల్లు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,మాజీ ఎంపీ కవితను ఆమనగల్లు మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నేత గుద్దేటి మహేశ్, దేరంగుల గణేశ్‌తో కలిసి మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్చం అందజేసి ఆమెతో ఆశీస్సులు తీసుకున్నారు. ఆమనగల్లులో బీఆర్ఎస్ పార్టీ స్థితిగతులు గురించి వాకబు చేసినట్లు గుద్దేటి మహేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలను చైతన్యవంతం చేయాలని, అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి సంసిద్దంగా ఉండాలని కవిత సూచించినట్లు గుద్దేటి మహేశ్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ వీడలేదు



సమావేశంలో మాట్లాడుతున్న గుర్రం కేశవులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి4. ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆపార్టీ చేసిన ప్రచారం పూర్తిగా అసబద్దమైనదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవులు, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య తెలిపారు. అధికార పార్టీపై అక్కసుతోనే బీఆర్ఎస్ దుష్ప్రచారానికి పాల్పడిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గుర్రం కేశవులు, వస్పుల మానయ్యల ఆధ్వర్యంలో చంద్రయాణపల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశం సంధర్భంగా పలు అంశాలపై చర్చించారు. బీఆర్ఎస్ చేసిన ప్రచారంలో కేవలం కుట్రలు మాత్రమే ఉన్నాయని ఆరోపించారు. అనంతరం గ్రామానికి బిజేపీ పార్టీకి చెందిన బాలకోటి, గోపి కాంగ్రెస్ పార్టీలో చేరారని, వారికి పార్టీ కండువ కప్పి స్వాగతం పలికినట్లు గుర్రం కేశవులు, వస్పుల మానయ్యలు తెలిపారు. కార్యక్రమంలో రాగ్యానాయక్, కృష్ణానాయక్, శ్రీనునాయక్, మల్లేశ్‌నాయక్, హర్యనాయక్, రవి, రమేశ్, గోపాల్, లక్ష్మణ్, శంకర్, చంద్రు, గోపి తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త,ఫిబ్రవరి 4 :** షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సునీతను మాజీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అగ్గనూరు విశాల విశ్వం, లతశ్రీ శ్రీశైలం గౌడ్, కృష్ణవేణి, సరిత తదితరులు ఉన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్రుద్‌ఖాన్, షాద్‌నగర్ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు ఎన్.ఆంజనేయులు యాదవ్, ఎన్.బాలస్వామి యాదవ్‌లు కమిషనర్‌ను కలుసుకొని సన్మానించారు.

# దేశానికే తెలంగాణ ఆదర్శం : ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్



విలేకరులతో మాట్లాడుతున్న ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సర్కారు అమలు చేస్తున్నపథకాలను నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటు న్నాయని టిపిసిసిసభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి రా సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. స్వల్పకాలంలోనే మహాలక్ష్మి, రైతు భరోసా,గృహజ్యోతి పథకాలనుఅమలుచేస్తూ అందరి మన్ననలను పొందుతూ నేడు ఇందిరమ్మఇళ్ళు, కొత్త రేషన్‌కార్డులు ఇవ్వడానికి లబ్దిదారుల ఎంపిక చేపట్టిందన్నారు. ఏడాది కాలంలోనే ఇన్ని పథకాలు అమలు చేసిన ఘనత కేవలం కాంగ్రేస్‌ప్రభుత్వానికి సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో స్థానిక విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్‌తో కలిసి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్‌పార్టీ ప్రజాధనాన్ని దుర్వినియోగంచేసి అప్పుల పాలు చేసిందన్నారు. పదేళ్ళ పాలనలో కేసీఆర్ చేసింది శూన్యమని, హంగు ఆర్భాటాలకు ప్రాధాన్యతనిచ్చి రాష్ట్ర అభివృద్దిని, ప్రజలను పట్టించుకోలేదని శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలుచేసిన అనేకపథకాలలో లొసుగులు బయటపడుతున్నాయని, గుట్టలు, రోడ్లు,నిర్మాణాలు, అడవులు, భూస్వాములు, అనర్హులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చి ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు.
రైతుభరోసా పేరిట ఇష్టారీతిన పథకం అమలు చేసి పంటపెట్టుబడి అనే పదానికి అర్థంలేకుండాచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఆయిళ్ళ ఆరో పించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులతో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారుకి అనేక సవాళ్ళు ఎదురవు తున్నా, ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా గాడితప్పిన శాఖలను సక్రమ మార్గంలో పెట్టుకుంటూ పారదర్శకమైన, ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. కాంగ్రేస్ సర్కారు సాధిస్తున్న రాష్ట్ర పురోగతిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ పార్టీ పసలేని విమర్శలకు దిగుతుందని ఆయిళ్ళ ఆరోపించారు.నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు కేవలం పింకీలకు మాత్రమే దక్కాయని, నేటి హస్తంపార్టీ పథకాలు నిజమైన అర్హులకు దక్కుతున్నాయని శ్రీనివాస్‌గౌడ్ అభివర్ణించారు. ఉనికి కోసం వెంపర్లా డుతున్న పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నార ని,వచ్చేస్థానికసంస్థల ఎన్నిక ల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అడ్రస్సులు గల్ల తు కావడం తథ్యమని ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఫోర్త్ సిటీ, ట్రిబుల్‌ఆర్, మెట్రోవిస్తరణ, గ్రీన్‌ఫీల్డ్ రోడ్ల నిర్మాణాలుప్రపంచానికే తెలంగాణ దిక్సూచిగా మార నుందని, అలాగే మహానగరం మరింత విస్తరణకు ఈభారీ ప్రాజెక్టులు దోహద పడుతాయని ఆయిళ్ళఆశాభావం వ్యక్తం చేశారు. కార్య క్రమంలో నాయకులు, కార్యకర్తలు బ్లాక్ కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు ఎంఏ ఖలీల్, ఖాదర్, కృష్ణానాయక్, ఫరీద్, నాజర్, కలీమ్, మహేశ్ ఉన్నారు.

## ఆశ్రమాలు తరతరాలకు తరగని సంపద : టిడిపి నేత బక్కని నర్సింహులు

### ఆశ్రమ ఆస్తుల బదలాయింపు శ్రేయస్కరం కాదు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4 :** ధర్మ ఏవ హతోహంతి..ధర్మో రక్షతి రక్షిత: తస్మాత్ ధర్మోన హంతవ్యో, మానో ధర్మోహతోవధీత్..ధర్మో రక్షతి రక్షిత: అనేవాఖ్యం "మహర్షి వాల్మీకి" రచించిన రామాయణంలోని ఒక శ్లోకం అనిధర్మాన్ని మనం అనుసరిస్తే ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుందని చెప్ప బడిందని, దీనిప్రకారంధర్మాన్ని బాధిస్తే అది తిరిగి మననే బాధిస్తుందని ధర్మ రక్షణ చేస్తే అది మనను రక్షిస్తుంది కాబట్టి ధర్మాన్ని నాశనం చేయ కూడదనేది శ్లోకం అర్థమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు వివరించారు.
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోనిమలయాళ స్వామి ఆశ్రమనిర్వహణ, ఆస్తుల విషయంలో మీడియాలో వస్తున్న ఆరోపణలపై మీడియా సమావేశం నిర్వహించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు, వ్యాపారస్తులు పలబట్ల నరసింహులు, పలబట్ల బాలరాజు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్ పాల్గొన్నారు.

**ఆశ్రమాలు భవిష్యత్ తరాలకు సంపదలు**
భారతదేశంలో ఏ ఆశ్రమాలైనా భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక సంపదలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. శ్రీ మలయాళ స్వామి ఆశ్రమం 1976వ ప్రాంతంలో పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దివంగత పలబట్ల వజ్రలింగం తన ఆస్తిలో కొంత భాగాన్ని రామకోటి జపయోగ్యం పేరిట శ్రీ మలయాళ స్వామి ఆశ్రమానికి వీలునామ చేశారని వివరించారు.భావితరాల కోసం నిరంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగే విధంగా ఆస్తులను సమకూర్చారని, ఎంతో మంది భక్తులు అనేక ప్రాంతాలకు చెందిన వారు శ్రీ మలయాళస్వామి ఆశ్రమ నిర్వహణ కోసం ఆస్తులను కూడా కేటాయించారని తెలిపారు. ఇందులో భాగంగానే ఆశ్రమానికి సంబంధించి నందిగామ పరిధిలోని సర్వే నెంబర్.1391లో భూమి, అదేవిధంగా పట్టణంలోని రైతు కాలనీలో సర్వే నెంబర్ 530లో 520 చదరపు గజాల స్థలం, పట్టణ నడిబొడ్డున ఒక ఎకరాకు పైగాశ్రీమలయాళ స్వామి ఆశ్రమం ఉన్నాయని, అదేవిధంగా ఫరూఖ్‌నగర్ మండలంలోని చించోడ్ గ్రామంలో దొరసాని మాజీ ఎంపీటీసీ లంకాల సరళారెడ్డి ఐదు ఎకరాల స్థలాన్ని ఈఆశ్రమం పేరిట ఇచ్చారని గుర్తు చేశారు.
అదేవిధంగా రైతు కాలనీలో ఉన్న 520 గజాల స్థలంలో ఉన్న పట్టదానికి సంబంధించి కరెంటు బిల్లును దయానంద స్వామి ఆశ్రమం పేరిట కాకుండా తన సొంత పేరిట మార్చుకోవడం ఎందుకనిఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.నందిగామలో ఉన్నభూమి ఏమైందని ఆయన పత్రికాముఖంగా ప్రశ్నించారు. అదేవిధంగా చించోడ్ గ్రామ పరిధజలోని సర్వే నెంబర్ 1391 లో ఉన్న ఐదు ఎకరాల భూమిని దొరసాని లంకాల సరళా రెడ్డి ఆశ్రమానికి రాసివ్వగా ఆ తర్వాత గంప రాధ అనే మహిళ పేరు మీద ఎలా అమలు అయ్యిందని, అదేవిధంగా ఐదు ఎకరాలలో రెండు ఎకరాలు గంప రాధ పేర, మరో మూడు ఎకరాలు వాడ్యాల పర్వతారెడ్డి పేరుపై ఎలా అమలయ్యిందని అనుమానం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కేంద్రాలు తరతరాలకు తరగని ఆస్తులని వీటిని వ్యక్తిగతంగా మార్చుకునే హక్కు ఎవరికీ లేదని, ఇది ఆధ్యాత్మిక తత్వానికి పూర్తిగా విరుద్దమని బక్కని ఆరోపించారు.
ఆశ్రమంలో అక్రమాలకు తావిచ్చే ప్రసక్తే లేదని దీని అభివృద్ధికి కృషి చేసిన వారు ఎందరో ఉన్నారని, వారి అభీష్టాలకు భిన్నంగా మలయాళ స్వామి ఆశ్రమ వ్యవహారంలో ఎవరు అక్రమంగా తలదూర్చినా వదిలిపెట్టే ప్రస్తే లేదని ఈ సందర్భంగా బక్కని నర్సింహులు హెచ్చరించారు.

## ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్‌కుమార్




పిహెచ్‌ం సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

**కొడంగల్,ఫిబ్రవరి 4ప్రభాతవార్త:**రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సుధీర్‌కుమార్ అన్నారు.మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ హాల్‌లో ఎంపీడీఓ ఉషశ్రీ అధ్యక్షతన వివిధ శాఖలల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయాశాఖలఅధికారులు తమశాఖల ఎజెండాలను చదవి విని పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ తగినంత త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.రాబోయే వేసవి కాలానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ సుదర్శన్‌రావు,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శశాంక్,ఎంఈఓ రాంరెడ్డి,సీడీపీఓ రజిత,ఎంపీఓ జైపాల్‌రెడ్డి,ఏపీఓ రాములు,ఏపీఎం వెంకన్న,హెచ్‌డబ్లుఓలు నిర్మల,వరలక్ష్మీ,హనుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వం కాలయాపన చేయడం దళితులకు ద్రోహమే

తెలంగాణ రాష్ట్ర యూనియన్ మాజీ చైర్మన్ రాజావరప్రసాద్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04 :** ఎమ్మార్పీఎస్ తలపెట్టిన లక్ష డప్పులు..వేయి గొంతుకలు కార్యక్రమానికి అనుమతి నిరాకరించడం ఖచ్చితంగా సీఎం రేవంత్ రెడ్డి కుట్రేనని, దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించనట్టు ప్రభుత్వ వ్యవ్హారం ఉందని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ కార్యా చరణకు పూర్తి సంఘీభావం తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. దళిత ఉద్యమ సామాజిక నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లకు పైగామాదిగలు, మాదిగ ఉపకులాలు సాగించిన రాజీలేని పోరాటం, ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని, వేలాదిమంది కేసులు, జైలు పాలయ్యారని, ఉద్యమం పూర్తిగా చివరి దశకు చేరుకుందని పేర్కొన్నారు. తరతరాలుగాఅణచివేతకు,వివక్షకు,నిరాదరణకు,అన్యాయానికి గురవుతున్న దళిత కులాల ఉద్యమాలకు సంఘీభావంగా నిలవాల్సిన బాధ్యత సమాజంలోని అన్ని వర్గాలకు ఉందన్నారు. తెలంగాణ సమాజంలో కీలక జనాభా ఉన్నదళితుల మధ్య అశాంతి రేగితే దాని ప్రభావం మొత్తం వ్యవస్థపై ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. గత కేసీఆర్ ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్రానికి పంపించి ఒదని, అలాగే ఎన్నడూ లేనివిధంగా మార్కెట్ కమిటీలలో, వివిధ నామినేటెడ్ పదవులలో దళితులకు రిజర్వేషన్ అవకాశం బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సంఘీభావం తెలియ జేస్తున్నామని రాజా వరప్రసాద్ మీడియా ముఖంగా వెల్లడించారు.

# ఎమ్మెల్యేకు తెలిసింది గుండు సున్నా..!



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్,ప్రభాతవార్త, ఫిబ్రవరి 4 :** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు తెలిసింది ఒక గుండు సున్నాయే అని.. ఇచ్చిన హామీలు మెజార్టీ శాతం పూర్తి చేయకుండా ఏడాదిగా కాలం గడిపిన తీరు ప్రజలకుతెలుసని బడ్జెట్‌పై చేస్తున్న విమర్శల కన్నా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన గుండుసున్న హామీలు అందరికీ తెలుసని షాద్‌నగర్ సీనియర్ బీజేపీ నాయకుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డివిమర్శించారు. మంగళవారం పట్టణంలోని మోహన్ సింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరుగ్యారెంటీల పేరుతో ఎన్ని గుండుసున్నాలు చుట్టారోప్రజలకు తెలియనిదా అని విమర్శించారు. ముఖ్యంగా రైతులకు ఎకరానికి రూ.15వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. రైతు కూలీలకు రూ.12వేలు ఎంత మందికి ఇచ్చారని, అంతా గుండు సున్నా కాదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నా కూడా ఒక్క ఇంటిని కూడా పేదలకు పంపిణీ చేయక పోవడం అసమర్థత కాదాఅనిప్రశ్నించారు. ఉద్యమకారులకు, జర్నలిస్టులకుఒక్కప్లాటుఅయినా ఇచ్చారా అని, గతఎన్నికల్లో జర్నలి స్టులకు రెండు ఎకరాలను సొంతంగా కొని ఇస్తాన ని చెప్పిన ఎమ్మెల్యేఎందుకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కూడాఇవ్వలేకపోయారని, ఆ హామీ నేటికీ గుండుసున్నా కాదా అని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ ద్వారా పదిలక్షల రూపాయలు ఎంత మందికి చేశారని , 200 యూనిట్ల విద్యుత్తు కొంతమందికి అమలవుతుందని,ఇంకా 20 శాతం మిగిలి వుందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎంత నరక యాతనగా ఉందో అర్థం చేసు కోవాలని, మహిళల ఇబ్బందులు పడుతున్నారని, కండిషన్‌లో లేనిబస్సులతో అవస్థలపాలవుతున్నారని, అదే విధంగా నాలుగు వేలరూపాయల పింఛన్‌కు కూడా గుండుసున్నా చుట్టారని విమర్శించారు. గతంలోమొగిలిగిద్ద మండల పోరాటం సందర్భంగాచించోడ్, మొగిలిగిద్దలను మండలాలు చేస్తే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను విమర్శిస్తూ, ఎందుకంటే ఆ ప్రాజెక్టు నిర్మాణం జరగదని నాడే కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారని, కేవలం లక్ష్మీదేవిపల్లి నినాదాన్ని ఎన్నికల్లో లబ్దికోసం వాడు కుంటున్నారని అన్నారు. తాము సంక్షేమా భివృద్ధి విషయాలపై మాట్లాడితే కాంగ్రెస్ నాయ కులు మాత్రం తనను వ్యక్తిగత విమర్శలు చేయ డం రివాజుగామారిందనివిష్ణువర్ధన్ రెడ్డి చెప్పుకొచ్చారు. స్థానికప్రజాప్రతినిధులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అభివృద్ధి పనులు చేపడితే వారికినిధులుఇవ్వకుండా స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పభుత్వసిద్ధంకావడం సిగ్గుచేటని విమర్శి ంచారు.ఈసందర్భంగా బీజేపీ కేంద్ర బడ్జెట్ గణాంకాలను మీడియాకు విడుదల చేశారు. ఈ సమా వేశంలో బీజేపీ నాయకులు మోహన్ సింగ్, లష్కర్ నాయక్, ఇస్నాతి శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, మఠం ఋషికేశ్, సుధాకర్, ఎదిర రాజు,గణేశ్,నరేందర్ రెడ్డి, కిషన్ నాయక్, అత్తాపురం మహేందర్ రెడ్డి, రంగన్న గౌడ్, రాజు నాయక్, ఆంజనేయులు, ఆకుల శ్రీను, రమేశ్, రాజు నాయక్, గణేశ్ నాయక్, కృష్ణ యాదవ్, తిరుపతి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సాహెబ్ గూడలో మున్సిపల్ కమిషనర్ తనిఖీలు



సాహెబ్ గూడ గ్రామంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**ఆదిభట్ల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనీ ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో గల సాహెబ్గూడ గ్రామానికి ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ పర్యటించడం జరిగింది. గ్రామ సమస్యల మీద గ్రామ ప్రజలందరినీ అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు నీళ్ల ఇబ్బంది, రోడ్ల కరెక్ట్ లేవని గ్రామ స్కూల్ కిచెన్ హాల్ గురించి ఇందిరమ్మ ఇండ్ల గురించి పింఛన్ల గురించి ఎలక్ట్రిసిటీ పోల్ గురించి డ్రైనేజీ గురించి మున్సిపల్ కమిషనర్‌కి గ్రామస్తులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ సానుకూలంగా స్పందించి టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ వాళ్ళతో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో మాట్లాడి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి అతి తొందరలోనే పనులు చేపిస్తానని గ్రామ ప్రజలకు చెప్పినారు. ప్రభుత్వం మీద వ్యతిరేకత రాకుండా ప్రతి సమస్య గ్రామ ప్రజలందరికీ ఇబ్బంది కాకుండా చూస్తానని అధికారులు ఆదేశించినారు ఈ యొక్క కార్యక్రమానికి విజయవంతం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాలతో ఎంఏజహంగీర్‌ఖాన్‌ఆధ్వర్యంలో యూత్‌యువసేన కమిటీ ఆధ్వర్యంలో ఈయొక్క ప్రోగ్రాంకి బాధ్యత వహించి గ్రామ ప్రజలందరిని సమస్యల మీద మాట్లాడి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను హర్షిస్తూ అన్నోజిగూడ బీజేపీ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూర్చేలా ఉండటంతో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో సంస్కృతి టౌన్‌షిప్ చౌరాస్తా వద్ద బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో మోడీ చిత్రానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో12లక్షలవరకు పన్ను రాయితీ, జాతీయ రహదారుల అభివృద్ధి, విమానాశ్రయాల ఏర్పాటు, దేశరక్షణ విషయంలో రాజీలేకుండా నిధులను పెంచడం వంటి పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలుపురోగతి చెందేలా బడ్జెట్ ఉందని అన్నారు. మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్, ఎస్సీఎస్టీ మోర్చా జాతీయ అధ్యక్షుడు నానావత్ బిక్కునాథ్ నాయక్, రాష్ట్ర పార్టీ కౌన్సిల్ సభ్యుడు అచ్చిని నర్సింహ, గొంగళ్ల బాలేశ్ కురుమ, కిషన్‌నాయక్,తౌర్యానాయక్‌శ్రీనివాస్‌రెడ్డి, విశ్వ జాదవ్ పాల్గొన్నారు.

## మారుమ్రోగిన గోవిందనామస్మరణ



శెట్టిపల్లిలో రథాన్ని లాగుతున్న భక్తులు

**ఆమనగల్లు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సంధర్భంగా మంగళవారం రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసంధర్భంగా గోవిందనామస్మరణ మారు మ్రోగి పోయింది. తాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం, ఆలయ వ్యవస్థాపక ట్రస్టీచైర్మన్ కోట్ల జగన్మోహన్, ఆలయ చైర్మన్ సింగిని శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జరిగిన రథోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. రథాన్నిపూలతో భారీగా అలంకరించి ఆకుట్టుకున్నారు. యువత ఉత్సాహంగా పాల్గొని రథాన్ని లాగి సందడి చేశారు. రథోత్సవం తిలకించడానికి చిన్నపెద్ద, వృద్దులు, గ్రామ మహిళలు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆమనగల్లు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

**ఆమనగల్లు ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో నీ శ్రీ లక్ష్మి ్మ చెన్నకేశవ స్వామీ దేవాలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగాజరిగాయి.ఆలయమూలవిరాట్‌శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు.దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రథసప్తమి ప్రత్యేకపూజలుజరిగాయి.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మూల విరాట్‌ను దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ నిర్వాహకులుభక్తులకుతీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలేమల్లయ్య, గోరటి నర్సింహ,లండ చంద్రయ్య, లండం కృష్ణయ్య, గోరటి దేవేందర్, గుండమల్ల జగన్, ఎనమళ్ళ రమేష్, కోరే రవి, ఎనమళ్ళ పర్వతాలు, లండంం ఈగులయ్య,ల ండంసాలయ్య,లండం నర్సింహ, వడ్డెమోని రవి, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల సమావేశానికి స్పందన కరువు

**యాచారం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థ ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేస్తున్న ప్రభుత్వం యంత్రాంగం. మంగళవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి అధ్యక్షతన పొలిటికల్ పార్టీల సమావేశం చివరి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి అతి తక్కువ మంది రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. .ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తాండ్ర రవీందర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాజ మొహిద్దిన్, సిపిఎం పార్టీ నాయకులు చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌తో పేదప్రజలకు చేయూత



నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రదానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు, రైతులకు, విద్యారంగానికి పెద్దపీట వేసిందని మేడ్చల్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మోహన్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యం లో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని మధ్యతరగతి ప్రజలకు, నెలసరి జీతాలు పొందే ఉద్యోగులకు లబ్ది చేకూరేవిధంగా ఉందని, తద్వారా దేశం ఆర్థికపురోగతిలో పయనించే అవకాశం ఏర్పడిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీకౌన్సిలర్లు, మల్లికార్జున్‌ముదిరాజ్, సరస్వతిమోహన్‌రెడ్డి, నాయకులు రవి, కిషన్, సురేష్, మహేష్, కృష్ణ, సురేష్‌ముదిరాజ్, నాగరాజు, నవనీత, విక్రం, నవీన్, శ్రీకాంత్, నరేందర్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ డివిజన్ బిసి మహిళాధ్యక్షురాలిగా అనిత



నియమాక పత్రం అందుకుంటున్న బిసి మహిళ అధ్యక్షురాలు అనిత

**తాండూరు టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బిసిమహిళల అభ్యున్నతికి మహిళాప్రతినిధులు కృషి చేయాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్ కందుకూరి అన్నారు. తాండూర్ అసెంబ్లీ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా రాజకాలనీకి చెందిన అనితకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత ఆరుసంవత్సరాలుగా బిసి సంఘం మహిళా ఉపాధ్యక్షురాలుగా అనిత, బిసి మహిళాసంఘం చేస్తున్న అనేక కార్యక్రమాల్లో అనిత చురుకుగా పాల్గొనవారని అందుకు గుర్తింపుగా జాతీయ బిసి సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశం మేరకు అనితను తాండూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా నియమించడం జరిగిందని ప్రతి గ్రామంలో నూతన బిసి మహిళా సంఘాలు ఏర్పాటుకు అనిత కృషి చేయాలని అన్నారు. అనిత మాట్లాడుతూ నాపై విశ్వాసంతో జాతీయ బిసి నాయకత్వం జిల్లా బిసినాయకులు అధ్యక్షులుగా నియమించినందుకు నాతో పాటు మహిళలు నన్ను ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలోనే బిసి మహిళాసభ ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్ మహిళా అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్‌చారి బిసి మహిళా సంఘం ప్రతినిధులు లక్ష్మీనరసమ్మ మంజుల విజయలక్ష్మి బషీరాబాద్ మండల అధ్యక్షురాలు వీరమని సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్ బిసి యువనాయకుడు టైలర్ రమేష్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి



టియుడబ్ల్యుజె డైరీని ఆవిష్కరించిన రాష్ట్రమంత్రి డి.శ్రీధర్‌బాబు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. మంగళవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టియుడబ్ల్యుజె 2025డైరీని మంత్రి శ్రీధర్‌బాబు నివాసంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ జర్నలిస్టులు సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే చర్యలు చేపడుతామన్నారు. తెలంగాణ రాష్ట్రవర్కింగ్ జర్నలిస్టులసంఘం (టియుడబ్ల్యుజె) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాశాఖ రూపొందించిన డైరీని మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు సమగ్ర సమాచారంతో ఉన్న ఈడైరీ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్‌అలీ, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి, మేడ్చల్‌జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకటరాంరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ టి.మల్కయ్య, జిల్లా నాయకులు గోవింద్, మాణిక్యరెడ్డి, చంద్రమోహన్, రాములు, అక్బర్, భాష, శ్రీనివాస్‌గౌడ్, నాగేందర్‌చారి, శ్రీధర్‌రావు, అనుబంధ కమిటీల కన్వీనర్లు చంద్రమౌళి, విజయ్, దామోదర్‌రెడ్డి, నియోజకవర్గాల ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు వల్ల మహేందర్‌రెడ్డి, వేముల శంకర్, శేషారెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, శివాజి పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా సిద్ధార్థ్ కటి

**తార్నాక, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ (పిసిపిఓ)గా సిద్దార్థ్ కటి పదవీబాధ్యతలు స్వీకరించారు. వీరు ఇండియన్ రైల్వేస్ పర్సనల్ సర్వీస్ 1996 బ్యాచ్‌కి చెందినవారు. గతంలో సిద్దార్థ్ ఈస్ట్ కోస్ట్ రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ గా విధులను నిర్వర్తించారు. న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుండి రాజకీయ శాస్త్రంలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీని పూర్తిచేశారు. మూడుదశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో వారు వివిధసంస్థల్లో సేవ లందించారు. ప్రారంభంలో నార్త్ ఫ్రాంటియర్ రైల్వేలోని కతిహార్ డివిజన్ లో అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్; దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్‌కు అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్, లాలాగూడ వర్క్‌షాప్‌కు వర్క్ షాప్ పర్సనల్ ఆఫీసర్‌గా, విజయవాడ డివిజన్‌కు సీనియర్ ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగ్ మేనేజర్, హైదరాబాద్ డివిజన్, సికింద్రాబాద్ డివిజన్ విజయవాడ డివిజన్‌లకు సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ దక్షిణ మధ్యరైల్వేలో కన్స్ట్రక్షన్ యూనిట్‌కు డిప్యూటీ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా, డిప్యూటీ చీఫ్ పర్సనల్ ఆఫీసర్, మ్యాన్ పవర్ ప్లానింగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పశ్చిమ మధ్యరైల్వే, జబల్పూర్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ అడ్మినిస్ట్రేషన్, ఈస్ట్‌కోస్ట్ రైల్వే భువనేశ్వర్‌లో చీఫ్ పర్సనల్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేషన్, దక్షిణమధ్యరైల్వేలో చీఫ్ పర్సనల్ ఆఫీసర్, ఐ.ఆర్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేషన్‌వంటి అనేక కీలకపదవులను నిర్వహిం చారు. ఇటీవలి కాలంలో ఆయన కార్మిక సంఘాలకు సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలు 2024ను విజయవంతంగా నిర్వహించినందుకుగాను రైల్వే బోర్డు ప్రశంసలను అందుకున్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వేలో పర్సనల్ బ్రాంచ్ ప్రధానాధిపతి గా డి ఎఆర్, కోర్టు కేసులలో సెమినార్లు నిర్వహించారు.

# భూ సమస్యలపై అవగాహనతోనే సమస్యల పరిష్కారం

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** భూ సమస్యలతోపాటు ఇతర సమస్యలపై అవ గాహన కలిపించుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్సు హాలునందు జిల్లాలో నూతనంగా విధులలోచేరిన 34మంది జూనియర్‌అసిస్టెంట్‌లకు అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ జూనియర్ అసిస్టెంట్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రెవె న్యూలో పని చేయటమంటే చాలా బాధ్యతతో పని చేయాల్సిన అవసరముందని అన్నారు. రెవెన్యూ ఒక్కటే కాదు, ఇతరశాఖలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తెలంగాణా చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ సమస్యలు ఉంటేనే ప్రజలు వస్తారని, వారు ఎందుకు వచ్చారు, ఏమి సమస్య ఉంది, అన్ని వివరాలు పూర్తిస్థాయిలో తెలుసుకొని ముందుకు వెళ్ళాల్సి ఉంటుందని అన్నారు. సిసిఎల్ఏ రూల్స్ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలలో అవగాహన కలిగి ఉండాలని, ప్రజల సమస్యలను సానుకూలతతో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం అదనపుకలెక్టర్ (రిటైర్డ్) సురేష్ పొద్దార్ రెవెన్యూ రికార్డ్స్, ఫైల్ సిస్టం, ఇనాం, ప్రభుత్వభూమి, క్లెయిమ్స్, అభ్యం తరాలు, భూ రికార్డులు, తెలంగాణా వివిధ చట్టాల అమలు తీరుపై అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅదనపుకలెక్టర్ లింగ్యానాయక్, ఏఓ ఫర్హీన, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ర్యాలీకి అనుమతి కోరుతూ డిఎస్‌పికి వినతి



డిఎస్పి శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**పరిగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మందకృష్ణమాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే లక్షడప్పులు...వెయ్యిగొంతుల సభకు ర్యాలీగావెళ్లేందుకు అనుమతి ఇవ్వాలం టూ పరిగి డిఎస్పి శ్రీనివాస్‌కు పరిగి నియోజకవర్గ ఎమ్మార్పిఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే ఎబిసిడి వర్గీకరణ సభకోసం వికారాబాద్ జిల్లా, పరిగిలో కొడంగల్ చౌరస్తా నుండి ఎబిఎస్ ప్లాజా వరకు డప్పులతో ర్యాలీగా వెళ్లేందుకు పరిగి డిఎస్‌పిని అనుమతి కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ తాలూకా నాయకులు సురేందర్, దేవునిగూడెం వెంకటన్న, సురేష్, వినోద్, గోపాల్, లాజర్, డా.రమేష్ పూదూర్, మాణిక్యం, గోపాల్, అశోక్, విజయ్, చౌడాపూర్ మండల వెంకట్ రాములు, మొగులయ్య, చిన్న వెంకట్‌రాములు, కుల్కచర్ల రమేష్, ఎమ్మార్పిఎస్ నాయకులు కలిసి వినతిపత్రం అందించారు.

## అభివృద్ధి పనుల పురోగతి

**తార్నాక, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** వివిద అభివృద్ధి పనుల పురోగతి, రైళ్ల కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై జోన్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై వివరణాత్మక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్‌అగ్రవాల్, వివిధశాఖలకు చెందిన ప్రధానాధిపతులతో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షాసమావేశంలో పాల్గొన్నారు. ఈసమీక్షా సమావేశంలో జనరల్ మేనేజర్ మార్గదర్శకాల ప్రకారం భద్రతా నియమాలు, విధానాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. చిన్నచిన్న తప్పిదాలు కూడా జరుగకుండా నివారించడానికి లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, గార్డులు మొదలైన అన్ని భద్రతా కేటగిరీ సిబ్బందికి క్రమం తప్పకుండా కౌన్సె లింగ్ సెషన్లతో పాటు సురక్షితమైన పని పద్ధతుల ఆచరణాత్మక ప్రదర్శనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. రైళ్ల భద్రతను నిర్ధారించడానికి తనిఖీలను ముమ్మరం చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జోన్ వ్యాప్తంగా పొగను గుర్తించే పరికరాలు, అగ్నిమాపక యంత్రాలు వంటి అగ్ని నిరోధక భద్రతా వస్తువుల లభ్యతను శ్రీ అరుణ్ కుమార్ జైన్ సమీక్షిం చారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి అన్ని భద్రతకు సంబంధిం చిన అవసరమైన పరికరాల నిల్వలను తగినంత ఉంచడానికి మెరుగైన కార్యాచరణ ప్రణాళికలను కలిగి ఉండాలని ఆయన అధికారులను ఆదేశించా రు. జోన్ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని జనరల్ మేనేజర్ సమీక్షించారు. డివిజన్ వారీగా సమయపాలన గణాంకాలను ఆయన పరిశీలించి సమయపాలన కోల్పోయిన రైళ్లను గుర్తించి పర్యవేక్షించాలని, వాటి సమయపాలనను మెరుగుపరచడానికి తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని జీఎం డివిజనల్ రైల్వే మేనేజర్లను ఆదేశించారు.

## దోమల సమస్య నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు

### -మూసీ పరివాహక ప్రాంతాలలో డ్రోన్ ఆపరేషన్

**అత్తాపూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మూసీ పరివాహక ప్రాంతాలలో రోజురోజుకు తీవ్రమవుతున్న దోమల సమస్యను నివారించడానికి జిహెచ్‌ఎంసి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ఒకవైపు దోమల ఉత్పత్తిని నివారించడానికి యాం టీ లార్వల్ ఆపరేషన్ చేస్తూ మరోవైపు మూసీ నదిలో గుర్రపు డెక్కను తొలగి స్తున్నారు. ఇందుకోసం మంగళవారం నుంచి పరిసర ప్రాంతాలలో డ్రోన్ ద్వారా అంటిల్లర్ వల్ల ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. చార్మినార్, ఖైరతా బాద్ జోన్ ఎంటమాలజి అధికారులు సిబ్బంది అత్తాపూర్, లంగర్ హౌస్ మధ్య ఉన్న మూసీ నదిలో గుర్రపు డెక్కన్ తొలగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా దోమల లార్వాను చంపడానికి మస్కిటో ఆయిల్ పిచికారి చేస్తున్నట్లు ఎంత మాజీ అధికారి నామాల శ్రీనివాస్ తెలిపారు. దాంతోపాటు మస్కిటో ఆయిల్ బాల్స్



ను నదిలోవేసి లార్వా అభివృద్ధి చెందకుండా ఆదిలోనే నిర్మూలించ డానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. దోమల నివారణకు కెహెచ్ అధికారులు సిబ్బంది చేపడుతున్న నివారణ చర్యలకు స్థానికులు సహకరించాలని బిజెపి జిల్లా నాయకులు కొమురయ్య కోరారు. దోమల నివారణకు ఖరీదైన డ్రోన్ టెక్నాలజీని వాడి వెంటనే స్పందిస్తున్న జిహెచ్‌ఎంసి అధికారులకు అత్తాపూర్ డివిజన్లోని స్థానిక కాలనీ, అపార్ట్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బుద్వేల్ రైల్వేస్టేషన్ వాసులకు దారి వదలండి

**-ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

**-మూసివేసిన రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే**

**-రహదారిని ఓపెన్ చేయాలని అధికారులతో చర్చ**

**-సానుకూలంగా స్పందించిన అధికారులు**

**అత్తాపూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా ఉన్న రహదారిని రైల్వే అధికారులు మూసివేయడం సరైంది కాదని అధికారులు వెంటనే రహదారి ఓపెన్ చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సూచించారు. ఎన్నో ఏళ్లుగా నేతాజీనగర్, వెంకటేశ్వర కాలనీ, బుద్వేల్ రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలవారు రైల్వేస్టేషన్ నుండి నడకదారి సాగిస్తున్నారు. బుద్వేల్ రైల్వేస్టేషన్‌వాసులు పరిశ్రమలో పని చేయ డానికి కానీ మరే ఇతర అవసరాలకు అయినా ఇదేదారి నుండి వెళ్లేవారు నేతాజీనగర్‌వాసులు కూడా స్కూల్, కాలేజీ ఏదైనా పనిమీద నగరానికి వెళ్లాలన్నా ఇటునుండి వెళ్లాల్సిందే. అయితే మూడురోజుల క్రితం ఈదారి రైల్వేస్టేషన్ అధికారులు మూసివేయడంతో అటునుండి ఇటు వెళ్లాలన్నా, ఇటు నుండి అటువెళ్లాలన్నా స్థానికప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో స్థానికనాయకులు ఈవిషయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వివరించ డంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మంగళవారం బుద్వేల్ రైల్వేస్టేషన్‌కు వచ్చి మూసివేసిన రహదారిని స్థానికనాయకులతో కలిసి పరిశీలించారు.



అనంతరం అధికారులతో మాట్లాడి కాలనీవాసులకు రైల్వేస్టేషన్‌లోకి వెళ్లడా నికి దారి ఇవ్వవలసిందిగా కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు రైల్వే అధికారులు బస్తీవాసులకు దారిని వదులుతామని ఒప్పుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ....కొన్ని సంవత్సరాలుగా పలు కాలనీవాసులు ఈదారిని సద్వినియోగం చేసుకుంటున్నారని ఇప్పుడు మూసివేయడంతో కార్మికులకు, విద్యార్థులకు, స్థానికప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వారిని ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. అనంతరం స్థానిక నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏఈ, స్థానికనాయకులు మాధవరెడ్డి సుధాకర్‌గౌడ్, దాస్, కుమార్‌యాదవ్, రాజు, చిరంజీవిగౌడ్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు చేయూతనిచ్చే విధంగా కేంద్ర బడ్జెట్



ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు చేయూతనిచ్చే విధంగా ఉందని మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజ హరినాథ్ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని వివేకానందవిగ్రహం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీచిత్రపటానికి బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ, మేడ్చల్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలోని బిజెపి పాలనను ప్రదానమంత్రి నరేంద్రమోడీ కొనసాగిస్తు న్నారని, అందులో భాగంగానే కేంద్ర బడ్జెట్‌ను ప్రజలకు ఉపయోగకరంగా ప్రవేశపట్టారని తెలిపారు. కేంద్రంలోని బిజెపిప్రభుత్వ హయాం లోనే దేశం ఆర్థికపురోగతి సాధించిందని అన్నారు. అంతేకాకుండా పారిశ్రామిక అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని, వ్యవసాయ రంగంలో కూడా అభివృద్ధిచెందిందని అన్నారు. అన్నిరంగాలుగా అభివృద్ధి దిశలో పయనిస్తున్న భారతదేశంవైపు నేడు ప్రపంచదేశాలు చూస్తున్నా యని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌తో సగటుజీవులు, ఉద్యోగస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, అందరికీ ఆమోదయోగ్యంగా బడ్జెట్ ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జగన్‌గౌడ్, ప్రేమ్‌దాస్, శ్రీకాంత్, అర్జున్, లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, సర్వేశ్వర్‌రెడ్డి, రాజు, వంశీ, పుష్పారెడ్డి, హేమలతారెడ్డి, అనిత, మహేష్, దశరథ, నర్సింగ్, పురుషోత్తం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే దళితుల జీవితాల్లో వెలుగులు

### -విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మెత్తల అంతయ్య

**నందిగామ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి హయాంలోనే దళితులకు న్యాయం జరుగుతుందని నందిగామ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉమ్మెత్తల అంతయ్య స్పష్టంచేశారు. నందిగామ మండలంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయింపుపై వర్షం వ్యక్తంచేస్తూ మండలకేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలంలో ఉన్న ఆయా గ్రామాల్లో ఉన్న ఎస్సీ కాలనీలకు సుమారు రూ.1కోటి49లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. నందిగామ గ్రామానికి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.12 లక్షలు సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం మంజూరు చేసినట్లు వెల్లడించారు. గత కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీలను పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపిటీసీలు కొమ్ము కృష్ణ, ఏఎంసి డైరెక్టర్లు సి.నర్సింలు, మల్లేష్, నాయకులు తులసిరామ్, బొమ్మగల్ల నర్సింలు, సుమన్, జంగయ్య, చెన్నయ్య, మహేష్, కృష్ణ, లింగంగౌడ్ ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో బోగస్ ఓట్ల విచారణ

**నందిగామ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** నందిగామమండలంలో సంచలన రాజకీయాలకు పేరెన్నికగన్న మొదల్ల గూడెం, మంచంపాడు, మసీదు మామిడిపల్లి గ్రామాలలో షాద్నగర్ ఆర్డీవో ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ అధికారులు అలర్ట్ అయ్యారు. మొదల్లగూడ ఓటర్‌లిస్టులో గ్రామానికి సంబంధించిన. ఓటర్లు లేరని, లిస్టులో అంతా గందరగోళ, తప్పులతడకతో నమోదయిందని గ్రామానికి చెందిన యాదగిరిరెడ్డి ఇదివరలో ఆర్డీవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు పరిశీలించిన ఆర్డిఓ ఆదేశానుసారం నాలుగుబృందాలుగా రెవెన్యూ అధికారులు మంగళవారం గ్రామాలలో పర్యటించి విచారణ చేపట్టారు. పూర్తి విచారణ అనంతరం పై రెవెన్యూ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని రెవెన్యూ కార్యాలయ సూపరింటెండెంట్ రాజు తెలిపారు. ఆర్డిఓ ఆఫీస్ స్టాఫ్ బృందంలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, ఉదయ్, జూనియర్ అసిస్టెంట్ ప్రవళిక, మంగమ్మ, ఆర్ఐ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక నాయకులు ఉన్నారు.

## పేద బ్రాహ్మణులకు దక్షిణ భారత కన్య కుబ్జ్ సభ



కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ భారత కన్య కుబ్జ్ సభ ప్రతినిధులు

**చార్మినార్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పేద బ్రాహ్మణులను ఆదుకోవటానికి దక్షిణ భారత కన్యకుబ్జ్ సభ అన్ని విధాల కృషి చేస్తున్నదని సభ అధ్యక్షులు డాక్టర్ రామ్‌కుమార్ తివారీ అన్నారు. పాతబస్తీ అంబికానగర్‌లోని కన్యకుబ్జ్ భవనంలో పద్నాలుగు మందికి ఉపనయనం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణ భారత కన్య కుబ్జ్ సభ ప్రెసిడెంట్ డాక్టర్ రామ్‌కుమార్ తివారీ మాట్లాడుతూ ఉన్నత విద్యాభ్యాసం కోసం బీద బ్రాహ్మణుల విద్యార్థులకు తమ సభ సహాయ సహకారాలను అందించటంతోపాటు పేదవిద్యార్థులకు ఉపకారవేతనా లను కూడ అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సభ ఉపాధ్య క్షులు, ప్రముఖసంఘ సేవకులు, రాకేష్ తివారీ, ప్రధాన కార్యదర్శి విజయ్‌పాల్ పాండే, కోశాధికారి గోపాల్‌ప్రసాద్ శుక్లా, సంయుక్త కార్యదర్శి భవానీ ప్రసాద్‌తివారీ, బాలప్రసాద్ తివారీ, రాజేంద్ర ప్రసాద్ తివారీ, శోభా దూబే, జయశంకర్ ప్రసాద్, తివారిలు పాల్గొన్నారు.

## మాదిగ సంఘాల డప్పు వాయిద్యాల ర్యాలీ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మూడుదశాబ్ధాలుగా ఎస్‌సీ జాబితాలో ఉన్న 59ఉపకులాలకు సమ న్యాయం జరగాలని కోరుతూ మందకృష్ణమాదిగ చేపట్టిన లక్షడప్పులు, వేలగొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిహెచ్‌ఈఎల్‌కు చెందిన మాదిగ ఉద్యోగులు పిలుపునిచ్చారు. భెల్‌లోని జగ్జీవన్‌రాం విగ్రహంవద్ద నుంచి లింగంపల్లి చౌరస్తా భెల్ చెక్‌పోస్టు వద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌విగ్రహం వరకు డప్పువాయిద్యాలతో ర్యాలీ నిర్వహిం చారు. ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవేందర్, తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ భెల్ అధ్యక్షులు సురేందర్ మాదిగలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ. ఈనెల 7వతేదిన హైదరాబాద్‌లో జరుగ నున్న లక్షడప్పులు, వేలగొంతులు సాంస్కృతిక ప్రదర్శనకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా మాదిగ సామాజిక వర్గం సిద్దమైందని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీల్లో ఉన్న 59 కులాలకు సమన్యాయం జరగాలన్నది ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ గత మూడుదశాబ్ధాలుగా చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో భెల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్, హెచ్‌ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నరేందర్, డిప్యూటి జనరల్ శెక్రటరీ రవికుమార్, ఐఎన్‌టీయుసీ నాయకులు గంగాధర్; కార్మిక నాయకులు వినోద్, కాంట్రాక్ట్ వర్కర్లు ప్రభు, బిహెచ్‌ఈఎల్ మాదిగ ఉద్యోగులతోపాటు పలు ప్రాంతాల మాదిగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడిగా భరత్‌గౌడ్**

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా(ముషీరాబాద్, సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజక వర్గాలు) అధ్యక్షుడిగా ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెవైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు గుండగౌని భరత్‌గౌడ్ నియమితులయ్యారు. బిజెపి అధిష్టానం ఆయన నియామకాన్ని దృవీకరించింది. బర్కత్‌పుర నగర బిజెపి కార్యాలయంలో బిజెపి సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ కాంతా రావు, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా పూర్వ అధ్యక్షుడు శ్యాంసుం దర్‌గౌడ్‌లు ఆయనకు నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భరత్‌గౌడ్ మాట్లాడుతూ ఈ పదవి తనపై మరింత బాధ్యత పెంచిందని, పార్టీ పటిష్టత కోసం అంకిత భావంతో చేసిన సేవలకు గుర్తింపు లభిం చిందన్నారు. తనకు పదవి కల్పించినందుకు కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ ఇంచార్జ్ బన్సాల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు వేర్వేరు ప్రమాదంలో ఇద్దరు మృతి మరో ఇద్దరికి గాయాలు

**మేడ్చల్, ఫిబ్రవరి 4. ప్రభాతవార్త:** రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్నాటకు చెందిన భవన కార్మికులు నగరంలోని బోయిన్‌పల్లిలో నివాసముంటున్న ఉషప్ప (40), శ్రీకాంత్, శ్రీనివాస్‌లు పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. పనినిమిత్తం మంగళ వారం ఉదయం ద్విచక్రవాహనంపై వెళుతూ మేడ్చల్ పారిశ్రామికవాడ వద్ద 44వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఉషప్ప అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్‌పై ఉన్న మరో ఇద్దరు శ్రీకాంత్, శ్రీనివాస్‌లకు గాయాలు అయ్యాయి. అదేవిధంగా మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామశివారులోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద 44వ జాతీయ రహదారిపై వరంగల్‌కుచెందిన చుక్క శ్రీచరణ్ (29) తన బుల్లెట్ బైక్‌పై వస్తూ ముందుగా వెళుతున్న కంటైనర్ లారీని ఢీకొట్టాడు. ఈప్రమాదంలో అతను లారీ చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలాలకు చేరుకుని మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.